సెల్ఫీ విత్ రాఖీ

అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలిచే రాఖీ వేడుకలను జిల్లాలో శనివారం ఘనంగా జరుపుకొన్నారు. సెల్ఫీ విత్ రాఖీలో భాగంగా కొందరు చిన్నాపెద్దలు రాఖీలు కట్టుకుని 'సాక్షి'కి వాట్సాప్ ద్వారా పంపించారు. వారి మధ్య అనుబంధం తెలియజేసే చిత్రాల్లో కొన్ని..



సుహాని, మన్విత్ పటేల్, మాదారంటౌన్‌షిప్
డాక్టర్ అభిషేక్, మంచిర్యాల
సత్యనారాయణరావు, మంచిర్యాల
చంద్రశేఖర్, ప్రవంతి, తాండూర్
అయిత సుజాత, పాక్కూర్, చెన్నూర్
సాయి ష్వరన్, షైష, మంచిర్యాల
శ్రేయాన్, అద్వ, షటిపల్లి గ్రామం, మం: కోటపల్లి
గుర్రం రాము, దండేపల్లి
నల్ల నాగేంద్రప్రసాద్, అంజలి
ఎస్.రాజేశ్వర్‌రావు, దండేపల్లి
బి.దివిజశ్రీ, దినేష్‌కుమార్, మంచిర్యాల
బండారి శ్రీనివాస్, లక్సెట్టిపేట
ఏ.రాజ్‌కుమార్, మంచిర్యాల
కుమ్మరి సలోనిక, మంచిర్యాల
శిశిర ఆదిత్రి, శ్రీనిక కృషి, గ్రామం: తిమ్మాపూర్, మం: మందమర్రి
అనిరుధ్, ఆదర్శ్, నాన్సి, నవ్య, చెన్నూర్
అభిలాష్, మానస, వేంపల్లి, హాజీపూర్. అమెరికాకు చదువు కోసం వెళ్తున్న తమ్ముడికి ఎయిర్‌పోర్ట్‌లో రాఖీ కట్టిన అక్క
కొలిపాక శ్రీనివాస్, సత్యమ్మ, బెల్లంపల్లి
కళావతి, కుమారస్వామి, మంచిర్యాల
శీల, రమేష్, గ్రామం: పొన్కల్, మం: జన్నారం
పోతరవేని శ్రీనివాస్, రామక్రిష్ణాపూర్, మందమర్రి
సాహితి, సాయికిషోర్, ఉదయ్‌రాజ్, లక్సెట్టిపేట
దుర్గం సుగుణాకర్, జన్నారం
కుడుక హిమాన్షు పటేల్, సిద్దీక్ష పటేల్, మంచిర్యాల
మహేందర్ కుర్మింగ్, ఎల్కేశ్వరం, భీమారం
ఆర్యన్ రోహిత్, తాండూర్‌-మాదారం
చిలువేరు పున్నం, మంచిర్యాల
యశస్విని, భీమారం
గుండ హరీష్‌గౌడ్, రాపల్లి హాజీపూర్
శివ నాని, పాత మంచిర్యాల
నార నగేష్, బెల్లంపల్లి
లట్టి మమత, చెన్నూర్
వేముర్ల సతీష్, వెంకటాపూర్, మందమర్రి
గడల సైనిక, వైహన్విక, సాయిప్రియతమ, దేవన్ష్, పారుపల్లి, మం: కోటపల్లి
బద్దరి ప్రవీణ్‌కుమార్, గ్రామం: సారంగపల్లి, మం: మందమర్రి
భూర్ల గణేష్, మంచిర్యాల
దూట సాద్విక, క్రిత్విక్, గ్రామం: ముదిగుంట, మం: జైపూర్
మనుశ్రీ, ఆదిత్య, సీసీసీ నస్పూర్
గురునాథం నరేందర్‌గౌడ్, గ్రామం: మైలారం, నెన్నెల
కిరణ్, సుస్మిత, దండేపల్లి
వరలక్ష్మి, చంద్రమౌళి, మంచిర్యాల
గురునాథం భాస్కర్ గౌడ్, గ్రామం: మైలారం, నెన్నెల
మల్కారి శ్రేయన్, మంచిర్యాల

క్లుప్తంగా

ఆలయ నిర్మాణానికి భూమిపూజ

మంచిర్యాలఅర్బన్: స్థానిక హమాలీవాడ పోచమ్మ చెరువు కట్టపై కట్టమైసమ్మ ఆలయ నిర్మాణానికి మాజీ కౌన్సిలర్ పూదరి సునీత ప్రభాకర్ శనివారం భూమిపూజ చేశారు. మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నల్ల శంకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తిరుపతి, స్థానికులు సుదమల్ల హరికృష్ణ, అశోక్‌తేజ, శ్రీనివాస్, పోచమ్మ చెరువు కట్ట వాకర్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లయ్య, ఆలయ కమిటీ సభ్యులు నర్సయ్య, రాజు, తిరుపతి, రవి, రామయ్య, నరేందర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ప్రేమ్‌సింగ్ మహారాజ్ జయంతి

జన్నారం: అఖిల భారతీయ లంబాడా సంత్ సేవాలాల్ దీక్ష గురు ప్రేమ్‌సింగ్ మహారాజ్ బాపు జయంతిని మండల కేంద్రంలో శనివారం ఘనంగా నిర్వహించారు. జువ్విగూడ తండా సమీపంలో ఆయన విగ్రహానికి పొన్కల్ మాజీ సర్పంచ్ జక్కు భూమేశ్, లంబాడా గిరిజనులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు. బంజారా లంబాడా సంఘం నాయకులు జాదవ్ సందేష్ నాయక్, పున్నం నాయక్, రవీందర్ నాయక్, గోవిందు నాయక్, సవాయిరాం, తుకరాం, లచ్చిరాం, బిక్కు, పాల్గొన్నారు.

అజంతా షూ కంపెనీ ప్రారంభం

మంచిర్యాలటౌన్: పట్టణంలోని మార్కెట్ రోడ్డులో శనివారం అజంతా షూ కంపెనీ ప్రీమియమ్ మల్టీ బ్రాండెడ్ మెగా ఫుట్‌వేర్ షోరూంను మున్సిపల్ మాజీ చైర్మన్ మంగీలాల్ సోమానీ ప్రారంభించారు. ఈ సందర్భంగా కంపెనీ డైరెక్టర్ గోపికృష్ణ కుంచి మాట్లాడుతూ జాతీయ, అంతర్జాతీయ ఫుట్‌వేర్ బ్రాండ్లు ఉన్నాయని, అధిక నాణ్యత, యూరోపియన్ ప్రమాణాలతో సామాన్య ప్రజలకు అందుబాటులో ధరలు ఉన్నాయని తెలిపారు. కుటుంబం అంతటికి ఒకే చోట పాదరక్షలు సరసమైన ధరలు, నాణ్యతతో కలిగి ఉన్నాయన్నారు. ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మాదంశెట్టి సత్యనారాయణ, కంపెనీ వైస్ ప్రెసిడెంట్ రెడ్డి సత్యప్రకాశ్, సేల్స్ హెడ్ సుంకర శ్రీనివాస్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ప్రారంభిస్తున్న మున్సిపల్ మాజీ చైర్మన్ మంగీలాల్ సోమానీ

ఘనంగా ఆదివాసీ దినోత్సవం



జన్నారం: భీంకు నివాళులర్పిస్తున్న నాయకులు



గఢ్‌పూర్‌లో భీం విగ్రహం వద్ద..

జన్నారం/బెల్లంపల్లిరూరల్/మంచిర్యాలరూరల్(హాజీపూర్)/చెన్నూర్/కోటపల్లి/లక్సెట్టిపేట/తాండూర్/భీమారం/నెన్నెల: ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని జిల్లాలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో ఆదివాసీ జెండాలను ఎగురవేశారు. జన్నారం, బెల్లంపల్లి మండలం గోండుగూడ, హాజీపూర్ మండలం గఢ్‌పూర్ శివారు, లక్సెట్టిపేటలో కుమురం భీం విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. చెన్నూర్, కోటపల్లి మండలం ఆలుగామ, తాండూర్, భీమారం, నెన్నెల మండలకేంద్రం, మైలారం గ్రామాల్లో ఆదివాసీల జెండాలను ఆవిష్కరించారు. చెన్నూర్‌లో తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేశారు. తాండూర్‌లోని ఐబీ చౌరస్తా నుంచి కిష్టంపేట వరకు ఆదివాసీలు సంప్రదాయ వాయిద్యాలతో నృత్యాలు చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి ఎర్మపున్నం, తుడుందెబ్బ నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ హయాంలో సిమెంట్ రోడ్లు

చెన్నూర్: పట్టణంలోని బేతాళవాడ, కౌటంవాడ, మారెమ్మ వాడల్లో కాంగ్రెస్ హయాంలోనే సిమెంట్ రోడ్లు నిర్మాణం జరిగిందని కాంగ్రెస్ నాయకుడు పెండ్యాల శ్రీకాంత్ అన్నారు. బేతళవాడలో శనివారం ఆయన మాట్లాడారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో మూడు వాడలు అభివృద్ధికి నోచుకోలేదన్నారు. కార్మికశాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి కాలనీల్లో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేశారని పేర్కొన్నారు. నాగన్న, మధు, భీం మధు, సందీప్, వెంకటి తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఓసీ అందజేత

భీమారం: హైదరాబాద్ నిమ్స్‌లో సెగ్యం బొందయ్య చికిత్స పొందుతున్నాడు. అతని భార్య లక్ష్మికి కాంగ్రెస్ నేతలు నరేష్, కోట రాజు, రాజు శనివారం రూ.2.50 లక్షల ఎల్‌వోసీని అందజేశారు.

ఘనంగా రక్షాబంధన్ వేడుకలు



రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యుడు ప్రవీణ్‌కు రాఖీ కడుతున్న మహిళ



బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లికి రాఖీ కడుతున్న సోదరి రజిని

దండేపల్లి/చెన్నూర్‌రూరల్/భీమిని/కోటపల్లి/చెన్నూర్/లక్సెట్టిపేట/మంచిర్యాలటౌన్/మంచిర్యాలరూరల్(హాజీపూర్)/జన్నారం/జైపూర్/నస్పూర్/తాండూర్/మందమర్రిరూరల్/భీమారం/వేమనపల్లి/బెల్లంపల్లిరూరల్: జిల్లావ్యాప్తంగా రక్షాబంధన్ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. సోదరీమణులు సోదరులకు రాఖీలు కట్టి ఒకరికొకరు స్వీట్లు తినిపించుకున్నారు. వారికి కట్నకానుకలు అందజేశారు. దండేపల్లి కేజీబీవీ ఆవరణలో చెట్లకు విద్యార్థినులు రాఖీలు కట్టారు. ముల్కల్ల తెలంగాణ సాంఘిక గురుకుల బాలుర విద్యాలయంలో విద్యార్థులతో ఒకరికొకరు రాఖీ కట్టుకున్నారు.

యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ వేడుకలు

మందమర్రిరూరల్: పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షుడు మాయ తిరుపతి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. నాయకులు సంతోష్, రాజేందర్‌గౌడ్, రమేశ్, శశిధర్, సురేందర్, మహేష్, సూరజ్ ఉన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

వేమనపల్లి: చెన్నూర్ మండలం కిష్టంపేటలోని బీఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం రెడ్డి ఆత్మీయ సమ్మేళనం నిర్వహించనున్నట్లు రెడ్డి సంక్షేమ సంఘం నాయకులు తెలిపారు. మండల కేంద్రంతోపాటు నీల్వాయి, జిల్లెడ గ్రామాల్లో శనివారం పోస్టర్లు ఆవిష్కరించారు. కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు రవీందర్ రెడ్డి, తంగళ్లపల్లి శ్రీదేవి హాజరవుతారన్నారు. నాయకులు కొండాల్‌రెడ్డి, మహేష్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రంగారెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.